10

# చెల్లించే దినం ఒకటుంది

## (5:1-18)

జార్జి వార్తా పత్రికల్లో ఒక ప్రకటనను చూచాడు, అతనికి క్రొత్తకారు ఎన్నడూ లేదు. నెలసరి చెల్లింపులు అంత తక్కువగా ఉంటాయని అతడు ఎన్నడూ ఊహించలేదు. ఉద్రేకంతో బరిలోనికి దిగి, ఎక్కువ సమాచారాన్ని సేకరించడానికి అతడు డీలర్‌ను కలిసికొన్నాడు. తాను ఊహించిన దానికంటె క్రొత్త కారు బలే ఉంది. అందులో ఒకరు కూర్చుండి, విలాసంతోకూడిన లోపలి భాగాన్ని తడివి చూచాడు. కారు ఇంజన్ మీద మూత తెరిచాడు, లోపలి భాగాలను, ఇంజన్ను పారజూచాడు.

అమ్మేవాడు అతని దగ్గరకు వచ్చి, దాన్ని నడిపించి చూస్తావా? అని అడిగాడు. ఇంకో సంవత్సరంలో తన పాత కారు మీదనున్న బాకీ తీరేవరకు క్రొత్తదాన్ని తాను కొనలేనని ఒప్పుకున్నాడు. అతడు ఊరకే చూస్తున్నాడు.

ఆ సమయంలో ఏమి మాట్లాడాలో, (సేల్స్‌మేన్), అమ్మకం చేసేవాడికి తెలుసు. “నడిపించి చూడు నీవు తిరిగి వచ్చినప్పుడు, అది నీకు నచ్చినట్టయితే, మనం ఏమి చేయాలో చూద్దాం” అని అన్నాడు. కొన్నిసార్లు నీ పాత కారు రుణం కూడ చెల్లించి, అదంతా క్రొత్త కారు లెక్కలోనే వేద్దామన్నాడు.

అరగంటలోపల జార్జి వలలో చిక్కుకున్నాడు. అదే కారు కావాలని మొదట జార్జి తన్నుతాను ఒప్పించుకున్నాడు. తరువాత, అతడు తన పాత కారువైపు చూస్తే, కొన్ని గీతలు దానిమీద కన్పించాయి. ఆ క్రొత్త కారే తనకు కావాలనే తీర్మానానికి వచ్చాడు. క్రొత్త కారుకు సొంతగాడైయుండడం ఎట్టిదో ఒకేసారి అతడు ఎరుగవలసి వచ్చింది. న్యూస్‌పేపర్‌లో చెప్పబడిన కారు ధర ప్రాథమికమైన ధర. అందులో ప్రత్యేకమైన పార్ట్సు వెల అందులో చేర్చబడలేదు. ఎక్‌స్ట్రా పార్ట్సు అన్నీ చేర్చేటప్పటికి, ధర ఎంతగా పెరిగిపోయిందో చూస్తే జార్జికి ఆశ్చర్యం కలిగింది.

ఈలాటి పరిస్థితిని సేల్స్‌మేన్ ముందుగానే సూచించాడు. “నేనేమి చేస్తానో చెప్తాను,” విను; “నీ పాతకారు రుణం నేనే చెల్లిస్తాను. ముప్పది ఆరు మాసాలకు నీవు యిప్పుడు నెలకు ఎంత కట్టుతున్నావో అదే కట్టుతూ ఉండు తరువాత ఉన్న నిలువను కావాలంటే నీవు రీఫైనాన్సు చేయవచ్చు. లేదా చెల్లించవచ్చు, అప్పుడు కారు నీదౌతుంది” అని అతడు వివరించాడు. అది ఎంతో తేలికగాను, బాధలేకుండ ఉన్నట్టు వినిపించింది. తన పాతదాన్ని ఎలా నడుపుకుంటున్నాడో అంత తేలికగానే అతడు క్రొత్త కారుకు సొంత గాడయ్యేలా కన్పించింది.

ఇప్పుడు, మరి మూడు సంవత్సరాల తరువాత, జార్జి తన ఉద్యోగాలు మార్చవలసి

వచ్చింది, తన భార్యకు అయిన చికిత్స ఖర్చులు పెరిగిపోయాయ్. ఆ కారుమీద కట్టవలసిన నిలువకు సంబంధించి నోటీసు జారీచేయబడింది. మూడు సంవత్సరాలుగా బకాయి చెల్లించుకొంటూ వస్తున్నా, నిలువున్న అప్పుయొక్క మొత్తము అతనికి భయము కలుగ జేసింది. అతడు యిప్పుడు తన పాత కారే ఉండి అప్పులేకుండా ఉంటే బాగుండునని కోరుకొంటున్నాడు.

చెల్లించే దినం ఎప్పుడును వస్తునేయుంటుంది! క్షణిక సుఖాల కొరకు పెట్టే ఖర్చులను చెల్లించే సమయం వచ్చినప్పుడు, "– నా దోష శిక్ష నేను భరింపలేనంత గొప్పది" అని కయీను అన్నట్టు తరచుగా మనం ఫిర్యాదు చేస్తాం (ఆది. 4:13). డబ్బు చెల్లించడం కష్టమని తెలిసి కూడ జార్జి క్రొత్త కారు కొనడానికి ఉద్వేగంతో (ఉబలాటంతో) కార్యం జరిగించినట్టే, పాపము యొక్క భ్రమచేత మనం శోధనకు తరచుగా లోబడి పడిపోతాం. దాన్ని గూర్చి మనం ఆగి ఆలోచించినప్పుడు, పాప భూయిష్టమైన జీవిత విధానం యివ్వగలిగిందంతా కేవలము క్షణిక సుఖమనే సంగతి తేలిపోతుంది. క్షణిక సుఖం అనుభవించాలనే కోర్కె పర్యవసానాలను మరుగుచేస్తుంది. తన భార్యతోనున్న నిబంధన బాంధవ్యాన్ని తెంపివేసి, మరొకదానితో కులకాలనుకునేవాడు, అలా వేరుపడుటలో ఉండే వేదనను, భార్యకు యివ్వవలసిన భరణాన్ని, లేదా తన పిల్లలను చూడడానికి నెలలో ఒకసారే కుదురుతుందనే విషయాన్ని అతడు ఆలోచింపడు. తన భార్య, పిల్లలు అనుభవించే వేదనను గూర్చి అతడు ఆలోచింపడు, ఆ సమయంలో అతడు పొందే ఉల్లాసాన్నే ఆలోచిస్తూ ఉంటాడు.

తమకు యిష్టం వచ్చినట్టు చేసికొనేటప్పుడు, ఆయన వారిని తొందరపెట్టకుండునట్లు తమ జీవితాల్లో ఎక్కడో కడగా దేవుని ఉంచడానికి కొందరు ప్రయత్నిస్తారు. తమ జీవితాల్లోనికి విపత్కాలము వచ్చి, సహాయం చేయడానికి అక్కడ దేవుడు లేకుంటే ఏమి జరుగుతుందనే విషయం వారు ఆలోచింపరు. వారు కేవలం శరీరము యొక్క తాత్కాలిక క్షణిక సుఖాన్ని గూర్చియే ఆలోచిస్తూ ఉంటారు. భక్తిగల భక్తిహీనమైన జీవిత విధానాల్లో ఉండే ప్రాథమిక వ్యత్యాసం ఏమంటే: ఒకడు తన జీవిత విధానంవలన వచ్చే తక్షణ ఫలితాలు ఆలస్యంగా వచ్చే బహుమానాలను అంగీకరిస్తే, మరొకడు తక్షణ బహుమానాలను అంగీకరిస్తూ తరువాత వచ్చే పర్యవసానాలను అలక్ష్యం చేస్తాడు. ఇప్పుడు, యిక్కడ అనే భావాలతో జీవించే వ్యక్తి, "ఏదైనా సంభవించితే, తరువాత దాన్నిగూర్చి చింతిస్తాను" అని తలంచుతాడు. అక్కడ పదం, "జరిగినట్టయితే" కాని "ఎప్పుడు" అనేది కాదు. ఫలితాలు తప్పక వస్తాయి. జాగ్రత్తలేని జీవితానికి ఎప్పుడును పెద్ద వెలయే చెల్లించవలసి వస్తుంది. "ఇప్పుడు కొని, తరువాత చెల్లించు" జీవిత విధానంలోని ఆనందాన్ని చెల్లించే దినం పాడుచేస్తుంది.

యూదాకు చెల్లించవలసిన దినం వచ్చినప్పుడు ఏమి సంభవించిందో విలాపవాక్యములు 5 తెలుపుతుంది. అనేక సంవత్సరాలుగా జనులు తమ్మును సంతోష పెట్టుకొనడంలోనే మునిగిపోయారు. చివరికి, (ఎట్టకేలకు) దాన్ని చెల్లించే దినం వచ్చింది. వారు ఎంత అప్పును మూటకట్టుకున్నారు! ఎంతటి వెల!

## కీర్తి పోయింది

"యెహోవా, మాకు కలిగిన శ్రమ జ్ఞాపకము చేసికొనుము దృష్టించి మామీదికి వచ్చిన నింద యెట్టిదో చూడుము" (5:1). నింద! అవమానము! అపకీర్తి! గర్విష్టులు భరించడానికి బహు కష్టమైనది అవమానం. అవమానాన్ని తప్పించుకొనడానికి జనులు ఏమైనా చేస్తారు. తమ తప్పులు ఒప్పుకొంటే అవమానంగా ఉంటుందని తప్పు చేయలేదని అంటారు. ఇతరులు అబద్ధమాడి, మోసంచేసి, దొంగిలించి, హత్యచేసి, తమ పాపాలు కప్పుకోవాలని ఒకదాని మీద ఒకటి పేర్చుకుంటారు. ఇందులో ఏదియు వారిని తక్కువ దోషులుగా చేయదు. అవమానంతో కూడిన తమ తలలు ఎత్తుకొని తిరగడానికి గాను అది యితరులనుండి తమ దోషాలను దాస్తుంది. ఏదియెలాగున్నా, వెల పుచ్చుకునేవాడు దేవుడు. ఆయనకు ఏదీ మరుగైయుండదు. "గూఢమైన ప్రతి యంశమునుగూర్చి దేవుడు విమర్శచేయునప్పుడు ఆయన ప్రతిక్రియను అది మంచిదే గాని చెడ్డదే గాని, తీర్పులోనికి తెచ్చు"నని సొలొమోను అన్నాడు (ప్రసంగి 12:14).

5:12, 14ల్లో, కీర్తి పోగొట్టుకొన్న యింకను రెండు సంఘటనలవైపుకు ప్రవక్త తన దృష్టిని మరల్చాడు: "వారేమాత్రమును పెద్దలను ఘనపరచలేదు," "పెద్దలు గుమ్మముల యొద్ద కూడుట మానిరి." పెద్దలు, అటు మతంలోను, యిటు  న్యాయ సంబంధమైన విషయాలలోను సమాజపు నాయకులై యుండిరి. ఈ మనుష్యులు సాధారణంగా బహు ఘనంగా ఎంచబడేవారు, ఎదుగుతున్న యువకులకు, వారు అనుకరణకు మాదురులై యుండిరి. వారు సలహాదారులును, సమాజానికి క్షేమమునిచ్చువారైయుండిరి.  అయినా, వారు ప్రజల మధ్య గౌరవాన్ని కోల్పోయి, దేశ పతనానికి వారు కూడ తమ వంతును చెల్లించారు. వారి మంచిపేరు కళంకం చేయబడింది.

సుకీర్తికన్న ఒక వ్యక్తికి ఎక్కువ విలువైనది మరేదీలేదు. "సుగంధతైలముకంటె మంచి పేరు మేలు" (ప్రసంగి 7:1ఎ). యిర్మీయా దినాల్లో, సుగంధతైలము బంగారము కంటె విలువగా ఎంచబడేది, కేవలం ధనవంతులు మాత్రమే దానికి చాలియుండగలిగేవారు. ఏదియెలాగున్నా, సొలొమోను ప్రకారం, శ్రేష్ఠమైన సుగంధతైలము గలవారికంటెను మేలిమి బంగారం గలవారికంటెను కీర్తి గడించినవారే ధనికులుగా ఎంచబడతారు. మంచిపేరు ఒకని జీవిత కాలంలో మేలుచేస్తుంది, అతని మరణానంతరం కూడ అది సుదీర్ఘంగా నిలిచియుంటుంది. పాపభరితమైన జీవిత విధానంతో సత్కీర్తిని అమితంగా వ్యయం చేయడం అన్నిటిని మించిన నష్టమైయుంది.

## స్వాస్థ్యం పోయింది

"మా స్వాస్థ్యము పరదేశుల వశమాయెను. మా యిండ్లు అన్యుల స్వాధీనమాయెను. మేము దిక్కులేనివారము తండ్రిలేనివారము మా తల్లులు విధవరాండ్రయిరి" (5:2, 3). యూదా స్వాస్థ్యము దేవునివలన అనుగ్రహింపబడినదై, పవిత్రమైనదిగా ఎంచబడింది. దేవుడైన యెహోవా ఇశ్రాయేలీయులకు ఆ భూమిని స్వాస్థ్యముగా అనుగ్రహించాడు – అది తరువాత తరమువారికి తమ పితరుల యీవిగా గాక, దేవుని యొద్దనుండి వచ్చిన

బహుమానంగానే వారు దాని పొందారు. ఇప్పుడు అది పోయింది. పరదేశులు, కనీసం దేవుని ఘనపరచని పరజనులు దాన్ని వశపరచుకున్నారు!

ఇశ్రాయేలు సమాజంలో తరచుగా విధవరాండ్రు దిక్కులేని పిల్లలు బహు దైన్యమైన స్థితిలో ఉంటారు. వారికుండే ఒకే జీవనము కూలిపని లేక దాస్యం. భర్త లేకుండ విధవరాలికి స్వాస్థ్యముండదు. తల్లిదండ్రులు లేకుండ దిక్కులేనివారికి స్వాస్థ్యముండదు. యూదా యొక్క స్థితి కూడ విధవరాండ్రు, దిక్కులేని పిల్లల పరిస్థితిలా ఉంది. వారు తమ తండ్రిని విసర్జించారు; లోకం యొక్క సొంతగానివైపు తమ వీపులు తిప్పారు. ఆయన వారిని వదులుకున్నాడు. సమస్తానికి సొంతగాడైన ఆయనను మనం విడిచిపెట్టితే, మన స్వాస్థ్యాన్ని పోగొట్టుకుంటాం.

## వ్యక్తిగతమైన అవసరతలు, హక్కులు, మరియు స్వాతంత్ర్యం పోయింది

తరువాత భాగంలో, పరదేశకులకు లోనైన జీవితం యొక్క శాంతి హీనమైన రూపచిత్రాన్ని యిర్మీయా చిత్రించాడు:

> ద్రవ్యమిచ్చి నీళ్లు త్రాగితిమి క్రయమునకు కట్టెలు తెచ్చుకొంటిమి. మమ్మును తరుమువారు మా మెడలమీదికి ఎక్కియున్నారు. మేము అలసట చెందియున్నాము, విశ్రాంతి యనునది మాకు లేదు. పొట్టకూటికై ఐగుప్తీయులకును అష్షూరీయులకును లోబడియున్నాము. ... దాసులు మాకు ప్రభువులైరి. వారి వశమునుండి మమ్మును విడిపింపగలవాడెవడును లేడు. ఎడారి జనుల ఖడ్గభయమువలన ప్రాణమునకు తెగించి మా ధాన్యము తెచ్చుకొనుచున్నాము. మహా క్షామమువలన మా చర్మము పొయ్యివలె నలుపెక్కెను. శత్రువులు సీయోనులో స్త్రీలను చెరిపిరి యూదా పట్టణములలో కన్యకలను చెరిపిరి. చేతులు కట్టి అధిపతులను ఉరితీసిరి (5:4–12ఎ).

తెచ్చుకున్నవారికి పొయ్యిలో పుల్లలు, త్రాగు నీరు ఉచితంగా దొరికే ప్రాథమిక అవసరతలు. బావులు లేక చెరువులనుండి నీరు, చెట్లనుండి కట్టెలు ప్రతి సమాజానికి తెచ్చుకుంటే సులభంగా లభిస్తాయి. పట్టణము ముట్టడి వేయబడినప్పుడు, ఎవడును బయటికి వెళ్లడానికో లోపలికి రావడానికో వీలులేదు సరిగదా; కట్టెలు ఏరుకొనడానికిగాని, నీళ్లు చేదుకొనడానికిగాని వారు అనుమతించబడలేదు. అవి లభించినప్పుడు, వాటివెల బహు అధికమౌతాయి. ఆహారం సిద్ధపరచుకొనడానికి కావలసిన, నీరు, కట్టెలు బహు గిరాకీగా ఉంటాయి. ఆహారము సిద్ధపరచుకొనడానికిని త్రాగడానికి అవసరమైన నీరు, కట్టెల కొరకు జనులు ఎంత విలువైనవాటినైనా మారకం చేసికొంటారు.

జీవించడానికి సరిపోయినంత ఆహారం కొరకు అన్య, విగ్రహ సంబంధమైన దేశాలవారికి యూదా జనులు కుదువపెట్టే వస్తువులుగా మారిపోయారు. వారు దాసులకు దాసులుగా మారారు. దేవుని పట్టణంలోనే వారి స్త్రీలు చెరపబడ్డారు. ఏలికల కుమారులే చిత్రహింసలతో చంపబడ్డారు. ఆకలిచేత జ్వరపీడితులై వారి శిశువులు మండిపోయారు. విశ్రాంతిగాని, విడుదలగాని వారికి దొరకకపోయింది.

ఆ సమయంలో, యూదాయొక్క అసలైన భౌతిక స్థితి యిలా వర్ణింపబడగా, మానక చేసిన పాపంవలన తేబడిన ఆత్మసంబంధమైన దుర్మార్గతను కూడ అది ఉదహరిస్తుంది. పాపముచేత దేవునినుండి దూరమైన ఆత్మను కూడ అది వర్ణిస్తుంది. వారి ఆత్మ సంబంధమైన స్థితిని యిర్మీయా జాగ్రత్తగా వర్ణిస్తున్నాడు. పాపములో కొనసాగేవారికి పాపం ఏమి తెస్తుందో – "జీతము," "వెల," "అలసట చెందు," "మందుచుందు," "శీలము చెరుచు," "కొల్లగొట్టు" అనే మాటలు అసహ్యమైన చిత్రాన్ని చిత్రిస్తుంది.

## పిల్లలను పోగొట్టుకొనడం

ఈ తరమువారు గత తరమువారి పాపఫలితాన్ని అనుభవిస్తున్నట్టు యిర్మీయా గుర్తించాడు:

> మా తండ్రులు పాపముచేసి గతించిపోయిరి; మేము వారి దోషశిక్షను అనుభవించు చున్నాము (5:7).
>
> యౌవనులు తిరుగటిరాయి మోసిరి, బాలురు కట్టెలమోపు మోయజాలక తడబడిరి (5:13).
>
> పెద్దలు గుమ్మములయొద్ద కూడుట మానిరి యౌవనులు సంగీతము మానిరి (5:14).

వారి చెడ్డపనుల ప్రభావం తమ ప్రియుల మీద కన్పిస్తుందని భక్తిహీనమైన జీవిత విధానాన్ని కోరుకున్న జనులు ఆలోచింపరు. తమ తలిదండ్రులు తమ కొరకు నిర్మించిన అవినీతియను తిరుగటిరాయిని విసరే స్థితికి పిల్లలు దిగక తప్పదు. తమ తలిదండ్రులు కూడబెట్టిన అక్రమమను భారము క్రింద వారు తొట్రుపడతారు.

కష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో ఎదిగినవారు, వారివంటి కష్ట స్థితి తమ పిల్లలకు రాకూడదని కొన్నిసార్లు బహుగా జాగ్రత్తపడతారు. అలాటి భావన నిజమైన అక్కరను వ్యక్తపరచునదైనా, దేవుని గూర్చిన జ్ఞానం విషయంలో తమ పిల్లలు ఎన్నడు లోపంలేని వారుగా ఉండ చూస్తామనేవారు ఎక్కువ ఘనులైయుంటారు. ఐశ్వర్యము, ప్రాధాన్యత, అధికారము అనే బలిపీఠముల మీద తమ పిల్లలను తలిదండ్రులే బలిచేసినప్పుడు, పిల్లలు ఆనంద గానం చేయడానికి ఏమీ మిగలదు.

మన జీవిత విధానాలు మన సొంతం, మనమీద తప్ప యితరులమీద వాటి ప్రభావం ఉండదని మనం ఆలోచింపగోరతాం. అది ఎన్నడూ అలా జరగదు! మనం బహుగా ప్రేమించే మన పిల్లల మీదనే అది దాని తీవ్రమైన ప్రభావాన్ని కనుపరుస్తుంది.

## ఆనందం పోగొట్టుకొనడం

పోగొట్టుకున్న తక్కినవాటితో పాటు, యూదా జనులు సంతోషం యొక్క అంతాన్ని కూడ చూచారు:

> సంతోషము మా హృదయమును విడిచిపోయెను; నాట్యము దుఃఖముగా మార్చ

> బడియున్నది. మా తలమీదనుండి కిరీటము పడిపోయెను మేము పాపము చేసియున్నాము, మాకు శ్రమ. దీనివలన మాకు ధైర్యము చెడియున్నది; సీయోను పర్వతము పాడైనది. నక్కలు దానిమీద తిరుగులాడుచున్నవి. మా కన్నులు దీని చూచి మందగిలెను (5:15–18).

సంతోషము లేక ఆనందము అనేది తమాషా లేక వేడుక కాదు. వేడుక అనేది బాహ్యమయ్యింది, తాత్కాలికమయ్యింది, ఉల్లాసపరచే సంఘటన కొనసాగుతున్నప్పుడు అది ఉంటుంది. దీనికి భిన్నంగా, ఆనందం అనేది హృదయముయొక్క అంతరంగపు స్థితి, అది నిలిచియుంటుంది. వేడుక అనుభవాన్ని ఆనందము పెంచవచ్చు గాని, వేడుక ఆనందాన్ని కలుగజేయదు.

నిజమైన ఆనందము ఉన్నతమైన ఉద్దేశంచేత పుట్టింపబడవచ్చు – హెచ్చింపబడిన గమ్యం, దేవుని జ్ఞానంచే యివ్వబడిన దిశగా అది కలిగింపబడవచ్చు. ఆనందమనేది దేవునితో గల సంబంధంవలన సహజంగా పుట్టేది. – నీవు దేవునివాడవని, దేవుడు నీ పక్షముననున్నాడని ఎరుగుటవలన కలిగేది. నిరంతరం దేవుని ప్రసన్నతలో ఉన్నవానినుండి తీసివేయబడదు, దేవుని ప్రసన్నతలో లేనివానికి అది యివ్వబడదు. తమ ఉద్దేశము యొక్క దృష్టినే యూదా జనులు కోల్పోయారు; వారు దేవునినుండి వేరు చేయబడినవారై తమ ఆనందాన్ని పోగొట్టుకున్నారు. దేవునితో తమ బాంధవ్యాన్ని పెంచుకొనడంలో తప్పిపోయారు.

వారు తమ ఆనందాన్ని పోగొట్టుకొనడానికి గల హేతువేమో యిర్మీయా తేటగా ఎరుగు: “మేము పాపము చేసియున్నాము, మాకు శ్రమ!” దేవుడు పరిశుద్ధుడు! పాపమెక్కడ ఉండునో ఆయన అక్కడ ఉండలేడు. ఉద్దేశపూర్వకంగా కొనసాగిస్తున్న పాపపు సమక్షంలో నివసించడం ఆయన స్వభావమునకు వ్యతిరేకం. ఆయన పరిశుద్ధుడైయున్నట్టు మనమును పరిశుద్ధులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చాడు (1 పేతురు 1:16).

## సందేశమేమి?

యిర్మీయా దినములనుండి ప్రజలు ఎక్కువగా మారలేదు, మనం మార్పు చెందామా? మన స్వభావము పాపముపట్ల మన మొగ్గుచూపు యింకను అలాగే ఉండిపోయింది. పాపము యొక్క ఫలితాలు కూడ అలాగే మిగిలియున్నాయా.

బైబిలు అంతటిలో కూడ, పాపము యొక్క ఫలితాలు సాధ్యమైనంత తేటయైన భాషలో వర్ణించబడ్డాయి. ఆ సందేశాన్ని మనం అందుకోవాలని దేవుడు కోరుతున్నాడు!

ప్రవక్తల కాలంలో, పాపాన్ని గూర్చి మాట్లాడడం ప్రజాభిమానాన్ని కోల్పోడమే అయ్యింది, నేటికిని అది అలాగే నిలిచిపోయింది. జనులు తమ అసహ్యపు స్థితిని ఎదుర్కొనడానికి గాని అంగీకరించడానికి గాని యిష్టపడనివారైయున్నారు. పాపపు స్వభావాన్ని గూర్చి మనం ఎరుగవలసిన నాలుగు వాస్తవాలు యిర్మీయాచే చిత్రింపబడిన పటంలో బయలుపరచబడ్డాయి.

(1) *పాపము మోసం చేస్తుంది.* యూదా జనులు, యెరూషలేము ప్రజలు ఆలాటి వినాశనకరమగు పరిస్థితులను తమ మీదికి బుద్ధిపూర్వకంగా తెచ్చుకొనియుండరు.

విషయం వారికి తెలుపబడినప్పటికిని, పాపమువలన కలిగిన భ్రమచేత వారు మోసగించబడినవారై కఠినపరచబడ్డారు. "గనుక, పాపమువలన కలుగు భ్రమచేత మీలో ఎవడును కఠినపరచబడకుండునట్లు – నేడు అనబడు సమయముండగానే, ప్రతిదినమును ఒకనికొకడు బుద్ధిచెప్పుకొనుడి" అని హెబ్రీ గ్రంథ రచయిత అన్నాడు (హెబ్రీ. 3:13). తప్పొప్పుల విషయములో మన గ్రహింపును తారుమారు చేస్తూ పాపము మనలను మోసగిస్తుంది. యిర్మీయా యిచ్చిన నిర్వచనంతో పోల్చితే, పాపాన్ని దాని పర్యవసానాన్ని లోకము నిర్వచించే తీరు తీవ్రముకానిదిగా ఉంటుంది.

మొదటి యోహాను 3:4 యిలా అంటుంది, "పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞ అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము'' దేవుని చట్టము లేక చిత్తమును అతిక్రమించడాన్ని యిది ప్రత్యేకించి సూచిస్తుంది. పాపమంటే ఏమిటో తెలిసికోవాలంటే, దాన్నిగూర్చి దేవుడు ఏమి చెప్పుతున్నాడో దాన్ని తెలిసికోవాలి. తప్పొప్పుల విషయంలో దేవుని ప్రమాణాన్ని అతిక్రమించడం పాపం. "సకల దుర్ణీతియు పాపము" అని మొదటి యోహాను 5:17 అంటుంది. దేవుని ప్రమాణం ప్రకారం ప్రవర్తించకపోవడం దుర్ణీతి.

మనం పాపం చేశామన్న సంగతిని గుర్తించినా, దాని ఫలితాలు తీవ్రంగా ఉండవని, లేక ఒకవేళ ఉన్నా, ఏదో ఒక విధంగా మనం తప్పించుకోవచ్చునని తలంచునట్టు మనం తేలికగా మోసగించబడతాం. ఏదెను తోటలో సాతాను హవ్వకు చెప్పిన తొలి అబద్ధం అదే (ఆది. 3:4, 5). దేవుడు యిలా చెప్పారు, "మీ పాపము మిమ్మును పట్టుకొనును అని తెలిసికొనుడి" (సంఖ్యా. 32:23).

(2) *పాపము దేవునినుండి వేరు చేయును.* యెషయా 59:1, 2 యిలా అంటుంది,

> రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు. విననేరక యుండునట్లు ఆయన చెవులు మందముకాలేదు మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను, ...

దేవునిచే తనకు తానే విడిచిపెట్టబడిన ఆత్మను వర్ణించడానికి మాటలు లేవు. ఆదాము పాపము యొక్క మహా గొప్ప ఫలితము, తాను ఏదెను తోటనుండి వేరు చేయబడడం, అంటే, దేవుని సముఖమునుండి అతడు వేరుచేయబడడమని అర్థం. యూదా తనకు తానే దేవునిచే ఒంటిరిగా విడిచిపెట్టబడిన దేశముగా శ్రమ అనుభవించింది. "దేవుడు వారిని అప్పగించెను" అంటూ రోమా 1లో పౌలు మూడుసార్లు దీన్ని వర్ణించాడు (24, 26, 28 వచనాలు). దేవునినుండి వేరుచేయబడినవారి స్థితిని గూర్చి ప్రభువైన యేసు మత్తయి 25:31–46లోని ఉపమానంలో బహు తేటగా వర్ణించాడు. 41వ వచనం యిలా అంది: "– శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి."

ఆత్మను నిత్య నాశనములోనికి తెచ్చే ఒకే విషయం పాపం. పాపము యొక్క చివరి, కడపటి ఫలితం మరణం (రోమా 6:23). భౌతిక మరణం శరీరంనుండి ప్రాణం వేరవ్వడం (యాకోబు 2:26); ఆత్మ సంబంధమైన మరణం అంటే, ఆత్మ దేవునినుండి ఎడబాటవ్వడం. భౌతిక మరణాన్ని మనం తప్పించుకోలేం, కాని ఆయననుండి వేరయ్యే మరణాన్ని

తప్పించుకొనడానికి ఆత్మకు ఆయన ఒక మార్గాన్ని ఏర్పాటు చేశాడు.

(3) *పాపము బానిసనుగా చేస్తుంది.* పౌలు యిలా రాశాడు, "లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావునిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా?" (రోమా 6:16) మనం ఏదో యొకదానిని సేవిస్తాం. ఇక్కడ, అటు తరువాత మనం అనుభవించబోయే జీవిత గుణం, మనం యిక్కడ జీవించే గుణంమీద ఆధారపడుతుంది. పాపము పనికిరాని యాజకుడు, కనికరములేని నియంత.

(4) *పాపము చెరుచును, శిక్షించును, చివరిగా నాశనం చేయును.* ఎఫెసీలోని క్రైస్తవులను పౌలు యిలా అర్థించాడు: "కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీనస్వభావమును వదలుకొని" (ఎఫెసీ. 4:22) పాపము క్రమక్రమంగాను శరీర ఆత్మలను నెమ్మది నెమ్మదిగాను నాశనం చేస్తుంది. పాపభరితమైన జీవిత విధానము కూరుకొనిపోయే యిసుకవంటిది. దానిలో ఎంత ఎక్కువ కాలం నిలిచియుంటావో దానిలోనుండి బయటికి రావడం అంత కష్టతరమై ఉంటుంది.

అయినా, నీవు వెలుపలికి రావచ్చు! "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్య జీవము" (రోమా 6:23). జీవములోనికి తెచ్చుటకు క్రీస్తు ప్రభువు మన పాపపు క్రయ ధనాన్ని చెల్లించారు. ఆత్మసంబంధమైన మరణమే దేవునినుండి ఎడబాటు. ఆత్మసంబంధ మైన జీవము దేవునితో ఏకం చేయబడడం. దేవునితో మనలను శాశ్వతంగా ఏకం చేయడానికి గాను క్రీస్తు ప్రభువు దేవునినుండి తాత్కాలికంగా దూరమయ్యారు. ఎఫెసీ. 4లో, ప్రాచీన స్వభావమును వదల్చుకొనుటను గూర్చి తెలిపిన తరువాత, పౌలు మాట్లాడుతూ యిలా అన్నాడు: "మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియు గలవారై దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనుడి" (23, 24 వచనాలు).

పాపము నిన్ను వశపరచుకొని మోసకరమైన దురాశలకు నిన్ను బానిసనుగా చేయ నిచ్చినందుకు విసిగిపోయినట్టయితే, జీవించే నీ ఉద్దేశాన్ని మార్చుకోవచ్చు. పాపపు బురదలో పొర్లాడడంతో నీవు అలసట చెంది, పరిశుద్ధతయొక్క ఆనందాన్ని నీవు అనుభవించగోరినట్టయితే, చెడిపోయిన జీవితపు సంకెళ్లను తెంచివేయగల శక్తిని ప్రసాదించే యేసుక్రీస్తు ప్రభువును ఆశ్రయించు. దేవుని పోలికగా సృజింపబడిన నూతన వ్యక్తిగా నీవు రూపొందగలవు, క్రీస్తులోనికి నీవు ముంచడం పొందకున్నట్టయితే, నీ ప్రేమను కనుపరచుటకు యిష్టపడి, ఆయనను నీ జీవితపు ప్రభువుగా చేసికొన గోరి నట్టయితే, అది నీవు ఈ దినమందే చేయాలి.

మన పాప రుణము చెల్లించే కార్యం రమారమి రెండువేల సంవత్సరాల క్రిందటనే, సిలువపైకి క్రీస్తు యిష్ట పూర్వకంగా వెళ్లిననాడే జరిగింది. త్రోవతప్పిన జనులు కూడబెట్టిన పాప రుణమంతటిని పూర్తిగా చెల్లించడానికి గాను ఆయన అక్కడికి వెళ్లారు. తన్ను ఎందరు వెంబడిస్తారో వారందరి పాపాల రుణాన్ని ఆయన ముందుగానే చెల్లించారు.

ప్రభువైన యేసు నీకొరకు చెల్లించిన రుణాన్ని నీవు అంగీకరించి ఆయనకు కృతజ్ఞతతో లోబడియుండవచ్చు, లేదా నీ పాపపు రుణాన్ని నీవు చెల్లించుకోవచ్చు కూడ. నీవు ఆ వెలను చెల్లింపగోరితే పరలోకాన్ని పోగొట్టుకుంటావు. క్రీస్తు వారి క్రయధనపు చెల్లింపును నీవు అంగీకరించినట్టయితే, నరునికి యివ్వబడిన మహా గొప్ప బహుమానాన్ని నీవు పొందవచ్చు: అది నిత్యజీవమను బహుమానం. ఈ దినము నీ రుణము చెల్లించే దినముగా చేసికో – నీ పాప రుణాన్ని ప్రభువైన యేసు చెల్లించడానికి నీ జీవితంలో మహా గొప్ప బహుమానాన్ని పొందడానికి నేడే అంగీకరించు.